



నేడు ముత్యాల ముగ్గుల పోటీలు


శామీర్‌పేట్ తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లు

ఉదయం 10 గంటలకు ప్రారంభం

మేడ్చల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు నేడు (4వ తేదీ, శనివారం) మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్‌లో బస్టాండ్ వెనక ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణం (మినీ స్టేడియం గ్రౌండ్స్)లో ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. గార్డెనింగ్ పార్ట్‌నర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్ వేర్) సహకారంతో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి కింద రూ.6 వేలు, ద్వితీయ బహుమతి రూ.4 వేలు, తృతీయ బహుమతి కింద రూ. 3 వేల నగదు బహుమతులు అందజేస్తారు. అలాగే మరో ముగ్గురికి ప్రోత్సాహక బహుమతులతో పాటు, ముగ్గుల పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతిని అందించనున్నారు. ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ముగ్గుల పోటీలో పాల్గొనే మహిళలు, యువతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు, యువతులు 9849776522, 9347054178 నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలి. మహిళలు, యువతులు నేరుగా ముగ్గుల పోటీ జరిగే కేంద్రానికి వచ్చి సైతం తమ వివరాలు నమోదు చేసుకుని పోటీల్లో పాల్గొనవచ్చు. ఈ పోటీలకు మూడుచింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి, తూంకుంట మునిసిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ వాణీ వీరారెడ్డి స్పాన్సర్స్‌గా వ్యవహరిస్తున్నారు.



ముగ్గుల పోటీలకు సిద్ధమవుతున్న తెలంగాణ క్రీడా ప్రాంగణం



రెవెన్యూ యోగం!

మళ్లీ మాతృశాఖకు వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు

గతంలో భూ పరిపాలనా విభాగంలో కీలకంగా వ్యవహరించిన వీఆర్‌వోలు, వీఆర్‌ఏలకు త్వరలో మళ్లీ రెవెన్యూ యోగం పట్టబోతోంది. గత ప్రభుత్వ హయాంలో పలు ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేసిన వీఆర్‌వోలు, వీఆర్‌ఏల్లో అర్హత, ఆసక్తి కలిగిన వారు మళ్లీ మాతృశాఖలోకి వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. డిసెంబర్ 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించగా, జిల్లాలో అధిక సంఖ్యలో వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు రెవెన్యూ శాఖలోకి వచ్చేందుకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది.

- వివిధ శాఖలకు సర్దుబాటైన వారికి అవకాశం ఇచ్చిన ప్రభుత్వం
- డిసెంబరు 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పూర్తి
- ఎంపికైన వారిని ఈనెలలోనే బదలాయించే అవకాశం
- ప్రభుత్వ నిర్ణయంపై వీఆర్‌వోలు, వీఆర్‌ఏల్లో హర్షాతిరేకాలు
- జిల్లాలో 198 మంది వీఆర్‌వోలు, 811 మంది వీఆర్‌ఏలు

వికారాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): భూపరిపాలనలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగానే ఒక్కో రెవెన్యూ గ్రామానికి గ్రామ స్థాయి అధికారిని నియమించాలని నిర్ణయించింది. గ్రామ స్థాయి అధికారుల నియామకాల్లో రెవెన్యూ అంశాలపై బాగా పట్టు ఉండి ఇతర శాఖల్లో సర్దుబాటైన వీఆర్‌వోలు, వీఆర్‌ఏలకు అవకాశం కల్పించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. గతంలో గ్రామ స్థాయిలో ఎంతో కీలకంగా వ్యవహరించిన వీఆర్‌వోలు రెవెన్యూ శాఖ పరంగానే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి అన్నీ తామై ఏర్పాట్లు చేసేవారు. ఓ వెలుగు వెలిగిన వీఆర్‌వోలు, వీఆర్‌ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు వీఆర్‌వో, వీఆర్‌ఏల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. వీఆర్‌వోలు, వీఆర్‌ఏలను తిరిగి తమ మాతృ శాఖలో తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో వారిలో సంతోషం వ్యక్తమవుతోంది.

2022లో ఇతర శాఖలకు సర్దుబాటు

2014లో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకు వచ్చింది. రెవెన్యూ శాఖలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం వీఆర్‌వోలు, వీఆర్‌ఏల వ్యవస్థను రద్దు చేసి వారిని ప్రభుత్వంలోని 38 శాఖల్లోకి సర్దుబాటు చేసింది. 2022, ఆగస్టులో జరిగిన

మిగతా 8వ పేజీలో...

అర్హత ఆధారంగా దరఖాస్తులు

వివిధ శాఖల్లో సర్దుబాటైన వీఆర్‌వోలు, వీఆర్‌ఏల్లో అర్హతల ఆధారంగా గ్రామ స్థాయి అధికారులుగా, సర్వేయర్లుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న శాఖ, ఉద్యోగం హోదా, అర్హతలు, సొంత జిల్లా, పని చేస్తున్న ప్రాంతం, సర్వేయర్‌గా పనిచేయాలనుకుంటే ఇంటర్‌లో మ్యాథమేటిక్స్, వీఎల్‌వోలు అయితే డిగ్రీ, ఇంటర్ అర్హతల వివరాలను దరఖాస్తు సమయంలో నమోదు సూచించించారు. స్టడీ సర్టిఫికెట్లతో పాటు సర్దుబాటు సమయంలో ఇచ్చిన నియామక ఉత్తర్వుల ప్రతులను అప్‌లోడ్ చేయాలని సూచించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే, రెవెన్యూ శాఖకు తిరిగి వచ్చేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వీఆర్‌వోలు, వీఆర్‌ఏలే కాకుండా మిగతా ఖాళీలను ఉద్యోగ నియామకాల భర్తీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఎంపిక చేసి తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెలాఖరులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసే అవకాశం ఉందని చెబుతున్నారు.



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మల్లారెడ్డి

రూ.1.56 కోట్ల విలువైన పనులు ప్రారంభం

కీసర రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): నగర విస్తరణకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధి 5, 6, 7 వార్డుల్లో రూ.1.56 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లాలోని అన్ని మున్సిపాలటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు గూడూరు సబిత, కౌకుంట్ల అనంతరెడ్డి, బిజ్జ శ్రీనివాస్, అన్నంరాజ్ లావణ్య, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్, శ్రీధర్, సాయినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని పార్టీ జిల్లా కార్యదర్శి కూరపాటి విజయ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, ఎదులాబాద్‌లోని గంగపుత్ర ఫంక్షన్ హాల్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్ష ఎన్నిక నియామకం కోసం వివిధ గ్రామాల లకు చెందిన 7 మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రాచకట్ల శ్రీశైలం, ఎర్రోళ్ల కుమార స్వామి, ప్రభంజన్‌గౌడ్, ఏనుగు మశ్చేందర్‌రెడ్డి, బసవ రాజు గౌడ్, నరేందర్ రెడ్డి, మహేష్ గౌడ్‌లు దరఖాస్తు చేస్తుకున్నారు. కార్యక్రమంలో రామోజీ, శ్రీరాములు, గ్యార చిరంజీవి, నగేష్, ఉదయ్ పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు

» కలెక్టర్ ప్రతీక్ జైన్



సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు, విద్యార్థులు

వికారాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడి దుడుకులను తట్టుకొని తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగానే జ్యోతిరావు పూలే, సావిత్రబాయి పూలే, సాంఘిక దురాచారాలను అరికడుతూనే మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన సంఘ సంస్కర్తలని కలెక్టర్ కొనియాడారు. మహిళలకు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించగలుగుతారనే సదుద్దేశంతో మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రీ బాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, డీఈవో రేణుకాదేవి, డీపీవో జయసుధ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విజయలక్ష్మీ, డీపీఆర్‌వో చెన్నమ్మ, వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సత్తార్, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తాళం వేసిన ఇళ్లే టార్గెట్

- కోణాపూర్‌లో నాలుగు ఇళ్లలో చోరీ
- 15గ్రాముల బంగారం, రూ. 8వేల నగదు అపహరణ

7



సమావేశంలో మాట్లాడుతున్న అటవీశాఖ జిల్లా అధికారి జ్ఞానేశ్వర్

అడవులను సంరక్షించుకోవాలి

అటవీ శాఖ జిల్లా అధికారి జ్ఞానేశ్వర్

వికారాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): అడవుల్లో జరుగుతున్న పనులు వేగంగా జరిగే విధంగా చూసుకోవాలని అటవీ శాఖ జిల్లా అధికారి జ్ఞానేశ్వర్ అన్నారు. ఆయన శుక్రవారం వికారాబాద్ అనంతగిరి గెస్ట్‌హౌస్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్న పంట పొలాల్లోని వ్యర్థాలను రైతులు కాలుస్తున్న సందర్భంలో నిప్పు అడవిలో పడి అడవి కాల్చివేతకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అడవులను రక్షించాలని పేర్కొన్నారు. అటవీ భూముల సంరక్షణలో అందరూ అప్రమత్తంగా ఉంటూ అటవీ భూముల ఆక్రమణలు జరుగకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణ

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

» సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

మూడుచింతలపల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంతో పాటు కేశవరం ప్రభుత్వ పాఠశాలలో హైదరాబాద్ బ్యాటరీస్ లిమిటెడ్(హెచ్‌బీఎల్) కంపనీ, జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాలను హెచ్‌బీఎల్ కంపనీ చైర్మన్ సతీమణి ఉమాప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పఠనంతోనే విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. హెచ్‌బీఎల్ కంపనీ వారు సీఎస్ఆర్ నిధులను కేటాయించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌బీఎల్ సంస్థ ప్రతినిధులు హనుష్, విజయలోఖ్మి, శారద, మురళీమోహన్, పద్మావతి, కేశవరం, మూడుచింతలపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, సంధ్య, జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు కవితా రెడ్డి, నాగమోహన్ పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారంలో ఫ్లెక్సీ వార్

- తమ వర్గం ఫొటోలు లేవంటూ చించివేత
- గ్రూప్ రాజకీయాలే కారణమంటూ ఆరోపణ
- దోమ మండలంలో ఘటన

7

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC యాదగిరి 70ఎంఎం - సంతోష్‌నగర్
64 Channel Dolby atmos 4k laser projection Centrally Air Conditioned with Luxary Seats (ప్రారంభ చిత్రం)

బ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి
మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈ నెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈ నెల 14న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడు జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

తాండూరు, జనవరి 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ఈనెల 4న (నేడు) పరిగి నంబర్-1 పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఫోరం జిల్లా అధ్యక్షుడు గాజుల బస్వరాజ్, పధానకార్యదర్శి చంద్రమోహన్‌లు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు టెస్ట్ ప్రారంభమవుతుందని అన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

బీసీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ నేత ఆర్ కృష్ణయ్య

రంగారెడ్డి అర్బన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర క్యాలెండర్‌ను కొండాపూర్‌లోని జిల్లా ఆస్పత్రిలో శుక్రవారం బీసీ నేత ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు. తెలంగాణ వైద్య సంచాలకులు డాక్టర్ రవీందర్‌నాయక్ ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్యను బీసీ ఉద్యోగుల సంఘ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ సంఘం నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ, యాదయ్య, జగన్మోహన్‌రావు, మధుకుమార్ పాల్గొన్నారు.

బీసీ మహాసభల రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సుధాకర్‌రావు



బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకపత్రం అందుకుంటున్న మచ్చ సుధాకర్‌రావు

చౌదరిగూడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మచ్చ సుధాకర్ రావును రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం షాద్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సుధాకర్‌రావుకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను చైతన్యవంతులను చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై ఉంచిన నమ్మకంతో రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయిలో కమిటీలు వేసి బీసీల మహాసభల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య, నర్సింహులు, మాధవ చారి, మల్లేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రం ఏర్పాటుకు సహకరించాలి



మల్లు రవికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తలకొండపల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వెల్జాల గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని నాయకులు నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవిని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రం ఏర్పాటుకు వెల్జాల అన్ని విధాల అనుకూలంగా ఉందని తెలిపారు. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయా డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని మల్లు రవి హామీ ఇచ్చారు. నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాసమూర్తి, నర్సింహులు, అజీజ్, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

గట్టిప్పలపల్లిని మండలం చేయాలి



దీక్షలో గిరిజన మహిళలు

తలకొండపల్లి , జనవరి 3 (ఆంధ్రజ్యోతి): గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గిరిజన మహిళలు శుక్రవారం నిరసన తెలిపారు. పాలనా సౌలభ్యం కోసం గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని 64 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదని గ్రామంలో జేఏసీ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిలే దీక్షల్లో కూర్చున్నారు. తొమ్మిది గ్రామ పంచాయతీలను కలిపి గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎంపీ, ఎమ్మెల్యేలు చొరవ చూపి తమ డిమాండ్‌ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని కోరారు. మండలముగా ప్రకటించే వరకు పోరాటం చేస్తామని జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్లు శరత్‌చంద్ర, ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి అనిల్, చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో రుక్కి, రూక్లీ, సుజాత, వసంత, లక్ష్మి, బుజ్జి, పద్మ, మీరా, బాలకృష్ణమ్మ, ఇసాక్, శ్రీధర్, మాణిక్యరెడ్డి, ఆంజనేయులు, వెంకటయ్య, జంగయ్య, రాములు, బాలయ్య ఉన్నారు.

ప్రమాణస్వీకారంలో ఫ్లెక్సీ వార్

దోమ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఒకే వర్గానికి చెందిన నాయకుల ఫొటోలు ఫ్లెక్సీలో వేశారంటూ కాంగ్రెస్‌లో ఒక వర్గం వారు బ్యానర్ చించివేశారు. దీంతో పోలీసులు వారిని సముదాయించి అక్కడి నుంచి పంపించేశారు. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సమావేశం అనంతరం భోజనం చేసేందుకు వెళ్లగా ఇంకో వర్గం వారు వెంకటేశ్, యాదగిరి, షబ్బీర్, జావీద్, నవీన్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యేతో మాట్లాడుతామని వెళ్లారు. అంతలోనే ఓ వ్యక్తి సభా ప్రాంగణంలో తిరిగి బ్యానర్ చించివేశాడు. పోలీసులు అప్రమత్తమై వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఎమ్మెల్యేగా గెలిపించినందుకు అరెస్టులా?

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా రామ్మోహన్‌రెడ్డిని గెలిపించినందుకు అరెస్టు చేస్తారా అని అధికార పార్టీకి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్, సంపల్లి హరిబాబా, షబ్బీర్, జావీద్, నవీన్‌రెడ్డి, రవి, నరేశ్ దోమ ప్రధాన చౌరస్తాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. సొంత పార్టీ నాయకులను పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం ఏంటనీ ప్రశ్నించారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి



నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలపక్ష నాయకులు

తలకొండపల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): తలకొండపల్లి క్రాస్ రోడ్డులో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు నిర్మించిన దిమ్మెను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్ష నాయకులు ధర్నా చేపట్టారు. రోడ్డు వెడల్పులో భాగంగా స్థానిక అంబేడ్కర్ భవనం ఎదుట ఉన్న అంబేడ్కర్ విగ్రహాన్ని ఆర్‌అండ్‌బీ అధికారులు తొలిగించి నడీ రోడ్డుపై ఉంచారు. దీంతో మండల పరిధిలోని రాజకీయ పార్టీల నేతలు చర్చించి తలకొండపల్లి క్రాస్ రోడ్డు వద్ద అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు దిమ్మె నిర్మించారు. దానిని గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలిగించారు. దిమ్మె తొలిగించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆమనగల్లు సీఐ ప్రమోద్‌కుమార్ ఫిర్యాదు చేశారు. నాయకులు సుధాకర్, జ్యోతయ్య, రఘురాములు, రఘుపతి, వెంకటయ్య, కిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

హాస్టళ్లను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతీక్‌జైన్



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

పరిగి,జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. శుక్రవారం పరిగి పట్టణంలోని బీసీ బాలుర, గిరిజన బాలుర, ప్రీ పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహం, గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల పరిసరాలను, వంట గదులను, వంటసామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బాలికల తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. వసతి గృహాలకు మరమ్మతులు చేయించేందుకు కావాల్సిన ప్రతిపాదనలు పంపిస్తే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అన్ని వసతి గృహాలకు నాణ్యమైన పెయింట్‌ను వేయించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్ రావు, వార్డెన్‌లు బసప్ప, రవీందర్,శంకర్‌లు ఉన్నారు.

మహిళా శక్తి క్యాంటీన్‌లో భలే రుచి

ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్‌లో ఆహార పదార్థాలు రుచికరంగా ఉన్నాయని కలెక్టర్ ప్రతీక్‌జైన్ నిర్వాహకులకు కితాబిచ్చారు. ఆయన కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించి తిరుగు ప్రయాణంలో శుక్రవారం రాత్రి పరిగిలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్‌ను సందర్శించారు. అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతితో కలిసి మిర్చిలు తిన్నారు. మిర్చిలు బాగా రుచికరంగా ఉన్నాయని ఆయన కితాబిచ్చారు. మిర్చీలకు సంబంధించి డబ్బులను స్వయంగా కలెక్టరే చెల్లించారు.

మరమ్మతు పనులను వేగవంతం చేయాలి

కొడంగల్: మండలంలోని బీసీ, ఎస్సీ ఎస్టీ బాలుర వసతి గృహాలను, సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహాలను కలెక్టర్ ప్రతీక్‌జైన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో మరమ్మతు పనులను వేగవంతం చేయాలన్నారు. బాలికల వసతి గృహం పరిసరాల్లో నిలిచిన మురుగు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషన్ బాల్‌రాంనాయక్‌కు సూచించారు. ఆయనవెంట తహసీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, ఏఈ రాకేశ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి భీమారాజ్, వసతి గృహాల సంక్షేమ అధికారులు వరలక్ష్మి, నారాయణ, శ్రీనివాస్, హనుమంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రోడ్ల నిర్మాణానికి రూ.2వేల కోట్లు

ప్రజా అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు పనులు చేపట్టాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గంలో పంచాయతీ రాజ్, రోడ్డు భవనాల శాఖ అధికారులతో కడా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ రోడ్ల నిర్మాణానికి రూ.2 వేల కోట్లు మంజూరైనట్లు తెలిపారు. రోడ్డు వేసే క్రమంలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా ప్రణాళికబద్ధంగా పనులు చేపట్టాలని సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సంజీవరెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రభాకర్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ నీలావతి, మిషన్ భగీరథ ఈఈ చల్మారెడ్డి, ఈడబ్ల్యూ ఐడీసీ ఈఈ రాంకుమార్, ఇంజనీరింగ్ విభాగం డీఈలు, ఈఈలు పాల్గొన్నారు.

కొందుర్గు గురుకులాన్ని సందర్శించిన జోనల్ అధికారి



గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న జోనల్ ఆఫీసర్ నిర్మల

చౌదరిగూడ, జనవరి 3(ఆంధ్రజ్యోతి): కొందుర్గు మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల బాలుర పాఠశాలను రంగారెడ్డి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్‌అధికారి నిర్మల సందర్శించారు. శుక్రవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'హాస్టల్ విద్యార్థులకు ఫైన్ వసూలు చేశారు' అనే వార్తకు స్పందించి గురుకుల పాఠశాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకులాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతోపాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవర్చేందుకు గైర్హాజరవుతున్న వారికి ఫైన్ విధించాలని నిబంధన ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా హాజరయ్యేలా ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించామని తెలిపారు. విద్యార్థులు సెలవులపై వెళ్లినపుడు తల్లిదండ్రులు సకాలంలో స్పందించి పాఠశాలకు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు.

సీఎంను కలిసిన శేఖర్‌యాదవ్



శంషాబాద్ రూరల్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శేఖర్‌యాదవ్ సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సురేశ్‌రాజ్ రెండోసారి పోలీసు కస్టడీకి..

- 4 రోజుల పాటు అనుమతించిన నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం
- మరో నిందితుడు శివకుమార్ 3 రోజుల పాటు పోలీసు కస్టడీకి
- మంగ్యానాయక్, లోక్యానాయక్‌ల కస్టడీ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా



వికారాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల ఘటనకు సంబంధించిన ఏ-2 నిందితుడు బోగమోని సురేశ్‌రాజ్‌తో పాటు మరొక నిందితుడు శివకుమార్‌లను నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం పోలీసు కస్టడీకి అనుమతించింది. ఈ కేసులో మొత్తం నలుగురు నిందితులను పోలీసు కస్టడీకి కోరగా, వారిలో ఇద్దరిని అనుమతించగా, మరో ఇద్దరు నిందితుల కస్టడీ విచారణ సోమవారానికి వాయిదా పడింది. లగచర్ల ఘటనకు సంబంధించి తెర వెనక సూత్రధారులను గుర్తించే పనిలో నిమగ్నమైన పోలీసులు సురేశ్‌రాజ్, మంగ్యానాయక్, శివకుమార్, లోక్యానాయక్‌లను విచారించేందుకు తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం శుక్రవారం విచారించింది. సురేశ్‌రాజ్‌ను నాలుగు రోజులు, శివకుమార్‌ను మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి ప్రత్యేక న్యాయస్థానం అనుమతించింది. సురేశ్‌రాజ్ చంచల్‌గూడ జైలులో, శివకుమార్ చర్లపల్లి జైలులో రిమాండ్‌లో ఉన్నారు. సురేశ్‌రాజ్‌ను శనివారం నుంచి నాలుగు రోజుల పాటు, శివకుమార్‌ను మూడు రోజుల పాటు పోలీసులు తమ కస్టడీకి తీసుకుని విచారించనున్నారు. లగచర్ల ఘటనలో సురేశ్‌రాజ్‌ను పోలీసులు తమ కస్టడీకి కోరడం ఇది రెండోసారి. గత డిసెంబరు 2, 3వ తేదీల్లో సురేశ్‌రాజ్‌ను తమ కస్టడీకి తీసుకుని విచారించిన పోలీసులు ఆ తర్వాత తాము సేకరించిన ఆధారాలకు అనుగుణంగా విచారణ జరిపేందుకు తమ కస్టడీకి ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇదిలా ఉంటే, మంగ్యానాయక్, లోక్యానాయక్‌ల కస్టడీ పిటిషన్ సోమవారం నాటికి వాయిదా పడింది.

ఇళ్లు మంజూరు చేయాలని ధర్నా



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆమనగల్లు , జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి అవాస్ యోజన కింద మున్సిపాలిటీ పరిధిలో రెండు వేల ఇండ్లు మంజూరు చేయిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని బీజేపీ నిలబెట్టుకోవాలని శుక్రవారం మున్సిఫల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యనాయక్ ఆధ్వర్యంలో కమిషనర్ వసంతకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక వర్గం పదవీకాలం ముగుస్తున్నదని, ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ చుక్క నిరంజన్‌గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు సయ్యద్ ఖలీల్, నాయకులు ఎంగళి రఘు, సాయిలు, వెంకటేశ్, శివకుమార్ ఉన్నారు.

త్వరలో మహానగరంగా మహేశ్వరం

కాంగ్రెస్ నియోజకవర్గ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న, దేప భాస్కర్‌రెడ్డి

కాంగ్రెస్ నియోజకవర్గ నేతలు మహేశ్వరం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): దేశానికే తలమానికంగా త్వరలో మహేశ్వరం మహానగరంగా మారుతుందని, అందుకు కాంగ్రెస్ నాయకులు, ప్రజలు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని మాజీ ఎమ్మెల్యే, పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డితో కలిసి శుక్రవారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతంపై చర్చించినట్లు తెలిపారు. 330 ఫీట్ల రోడ్డు, ఓఆర్‌ఆర్ టు ట్రిబుల్‌ఆర్ వరకు విస్తరించే రోడ్డు, పలు రకాల పరిశ్రమలకు భూ సేకరణ సమస్య తలెత్తకుండా చూడాలని రైతులు నష్టపోకుండా పరిహారంతోపాటు ప్లాట్లు, మహిళలకు సోలార్ ఎనర్జీ ప్లాంట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. ప్రపంచ స్థాయి అగ్ర సంస్థలు ఫోర్త్ సిటీకి క్యూ కడుతున్నాయని సీఎం చెప్పారన్నారు. మహేశ్వరం, కందుకూరు మండలాలను మున్సిపాలిటీలుగా మార్చడంపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు నాయకులు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీతో సహా ఫోర్త్ సిటీ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి తెలిపారు.



జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన నీరటి అంజలిని అభినందిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

క్రీడల్లో రాణిస్తున్న గ్రామీణ క్రీడాకారులు

వెయిట్ లిఫ్టింగ్‌లో విద్యార్థిని ప్రతిభ

కులకచర్ల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సీఎం కప్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అంతారం గ్రామానికి చెందిన విద్యార్థి నీరటి అంజలి ప్రథమ బహుమతి సాధించింది. నీరటి లక్ష్మి, శివరాజ్ దంపతుల కూతురు అంజలి హకీంపేట్ క్రీడా పాఠశాలలో పదో తరగతి చదువుతుంది. గత నెల 19, 26 తేదీల్లో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థిని ప్రతిభకు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ అంజలిని అభినందించారు. ఈ నెల 26 నుంచి జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది. పేద కుటుంబం నుంచి వచ్చిన తనను ఆదుకోవాలని ఆమె కోరింది.

పరిగి అభివృద్ధికి చర్యలు



నస్కల్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జనవరి 3(ఆంధ్రజ్యోతి): పరిగి నియోజకవర్గాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పరిగి మండలం నస్కల్ నుంచి బర్కత్‌పల్లి వరకు రూ.99 లక్షలతో తారురోడ్డు, నస్కల్‌లో రూ.20 లక్షలతో హెల్త్ సబ్‌సెంటర్,కేజీబీవీలో రూ.81 లక్షలతో అదనపు తరగతుల నిర్మాణం, రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, నర్సయాగూడెంలో రూ.20 లక్షలతో కల్వర్టు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.232 కోట్లతో వివిధ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. రూ.20 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లు, రూ.23 కోట్లు ఎన్‌ఆర్‌ఈజీఎస్ రోడ్లు, రూ.20 కోట్లతో తండాలకు తారు రోడ్లకు నిధులు మంజూరు వచ్చిందని తెలిపారు. రూ.10 కోట్లు ఎస్‌డీఎఫ్ నిధులు తీసుకోచ్చానని తెలిపారు. రూ.80 కోట్లతో గడిసింగాపూర్, రంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. ఒక్క మున్సిపల్‌లోనే రూ.41 కోట్ల పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. రాష్ట్రంలోనే పరిగిని అగ్రగామిగా నిలుపుతానని తెలిపారు. కార్యక్రమంలో పరిగి ఏఎంసీ చైర్మన్ పరశురాంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్, గ్రామ ప్రత్యేకాధికారి వైజయంతి, డీసీసీ కార్యదర్శులు ఎన్.రామకృష్ణ, దండు అశోక్ పాల్గొన్నారు.



కోణాపూర్‌లో చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

తాళం వేసిన ఇళ్లే టార్గెట్

కోణాపూర్‌లో నాలుగు ఇళ్లలో చోరీ ● 15 గ్రా. బంగారం, రూ.8 వేల నగదు అపహరణ

తాండూరు రూరల్, జనవరి 3, (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన తాండూరు మండలం చెనిగేశ్‌పూర్ అనుబంధ గ్రామమైన కోణాపూర్‌లో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కరన్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బంటు నర్సింహులు ఇంటికి తాళం వేసి పక్కనే ఉన్న మరో గదిలో నిద్రిస్తున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు ఆ ఇంటి తాళాన్ని పగులగొట్టి, బీరువాలో ఉన్న పది గ్రాముల బంగారు గుండ్లతోపాటు మూడు గ్రాముల చెవి కమ్మలు, మరో రెండు గ్రాముల మ్యాట్నీలతోపాటు రూ.5వేల నగదును ఎత్తుకెళ్లారు. పక్కనే ఉన్న బంటు తిప్పయ్య ఇంటికి తాళం వేసి మరో గదిలో నిద్రిస్తున్నాడు. ఆయన ఇంటి తాళం పగులగొట్టి రూ.2వేల నగదు, తిప్పయ్య దుస్తులు ఎత్తుకెళ్లారు. సమీపంలోని ఏపూర్ ప్రసాద్ కుటుంబం హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఆ ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో వస్తువులు చిందరవందర చేశారు. కొన్ని వస్తువులు ఎత్తుకెళ్లారు. ఇదే గ్రామంలో రంగంపల్లి వెంకటయ్య ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంటి తాళం పగలగొట్టి వస్తువులన్నీ చిందరవందర చేశారు. శుక్రవారం ఉదయం లేచి చూసిన వారంతా అవాక్కయ్యారు. వెంటనే బాధితులు కరన్‌కోట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ విఠల్‌రెడ్డి డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేశ్‌కు సమాచారం అందించారు. అనంతరం డీఎస్పీ, సీఐ, ఎస్ఐ గ్రామంలో చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనుమానితులు ఉంటే సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రెవెన్యూ యోగం!

(5వ పేజీ తరువాయి)

వీఆర్‌వోల సర్దుబాటులో వారి విద్యార్హతలను ఆధారంగా రెవెన్యూ, మునిసిపాలిటీ కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్లుగా, రికార్డు అసిస్టెంట్లుగా అవకాశం కల్పించారు.

అప్పట్లో జిల్లా వ్యాప్తంగా 198 మంది వీఆర్‌వోలు పనిచేయగా అందులో 188 మందిని 38 శాఖలకు సర్దుబాటు చేశారు. కాగా, ఏడాది తర్వాత వీఆర్‌ఏలను సైతం ఇతర శాఖలకు కేటాయించారు. జిల్లాలో 980 వీఆర్‌ఏ పోస్టులు ఉండగా, 811 మంది విధులు నిర్వహించారు. కాగా, వారిలో 60 ఏళ్లకు పైబడిన వారు 160 మంది ఉన్నట్లు గుర్తించారు. వారిని మినహాయించి వీఆర్‌ఏలుగా విధులు నిర్వహించిన 625 మందిని 18 శాఖలకు సర్దుబాటు చేశారు. మిషన్ భగీరథకు 109, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖకు 43, ఇరిగేషన్ అండ్ క్యాచ్‌మెంట్ ఏరియా డెవలప్‌మెంట్ శాఖకు 47, పశు సంవర్ధ శాఖకు 40, సివిల్ సప్లయీస్ శాఖకు 8, కో ఆపరేటివ్ శాఖకు 2, ఐఅండ్ పీఆర్‌కు 3, డీఐఈవో 2, ఎడ్యుకేషన్‌కు 5, ఫిషరీస్‌కు ఇద్దరు చొప్పున సర్దుబాటు చేసిన విషయం తెలిసిందే. వివిధ శాఖల్లోకి సర్దుబాటైన వీఆర్‌వోలు, వీఆర్‌ఏల్లో మెజార్టీ సంఖ్యలో తిరిగి రెవెన్యూ శాఖకు వచ్చేందుకు సుముఖంగా ఉన్నారు. కాగా, ఎంత మంది తిరిగి రెవెన్యూ శాఖకు వచ్చేందుకు దరఖాస్తు చేసుకున్నారనేది స్పష్టత రాలేదు.

కష్టపడిన వారికి సముచిత స్థానం

● ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



పీఏసీఎస్ చైర్మన్‌తో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

దోమ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మోత్కుర్ పీఏసీఎస్ చైర్మన్ ఆగిరాల యాదవరెడ్డి ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పరిగి నియోజకవర్గంలో రూ.300 కోట్లు రుణమాఫీ అయినట్లు తెలిపారు. రైతులకు తిరిగి కొత్త రుణాలు అందించేందుకు బ్యాంకులు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుకు నీటిపారుదల శాఖ మంత్రి, ఆర్థిక మంత్రితో చర్చించగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రాజెక్టు నిర్మించి పరిగి నియోజకవర్గ ప్రజల చిరకాల కలను నెరవేరస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శేఖరయ్య, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, భాస్కర్, మల్లేశ్, కిష్టమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి ఆయూబ్, శంతకుమార్, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహులు, నర్సింహారెడ్డి, లాల్‌కృష్ణ ప్రసాద్, సత్యనారాయణరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి,యాదయ్యగౌడ్, అనంతయ్య పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పీఆర్టీయూ నాయకులు నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్, పీఆర్టీయూ నాయకులు గోపాల్, లాల్యానాయక్, కృష్ణయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌సింగ్ పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణకు రూ.471 కోట్లు

పరిగి: నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ రోడ్ల విస్తరణకు రూ.471కోట్లు మంజూరైనట్లు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. పరిగి-వికారాబాద్ వయా నస్కల్‌రోడ్డు నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణానికి రూ.131కోట్లు, పరిగి-షాద్‌నగర్ వరకు నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణానికి రూ.260కోట్లు మంజూరైనట్లు తెలిపారు. గడిసింగాపూర్ నుంచి రంగారెడ్డిపల్లి వరకు డబుల్‌రోడ్డు నిర్మాణానికి రూ.80కోట్ల నిధులు వచ్చాయని తెలిపారు. ఈ వారంలో టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.

క్రైం కార్నర్

శస్త్రచికిత్స మర్నాడు మహిళ మృతి!

● ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన

పరిగి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): శస్త్రచికిత్స చేసిన మర్నాడే ఓ మహిళ మృతి చెందింది. ఇందుకు వైద్యులు, ఆస్పత్రి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని ఆమె బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ ఘటన పరిగిలో శుక్రవారం జరిగింది. మృతురాలి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... దోమ మండలం గూడూరుకు చెందిన వడ్డె యాదమ్మ(40) అనారోగ్యంతో పరిగిలోని సాధన ఆస్పత్రిలో చేరింది. వైద్య పరీక్షలు చేసి వైద్యులు గర్భసంచిని తొలగించాలని సూచించారు. గురువారం శస్త్ర చికిత్స చేసి గర్భసంచిని తొలగించారు. శుక్రవారం ఉదయం యాదమ్మ ఆరోగ్యం పరిస్థితి విషమించింది. ఆ సమయంలో ఆస్పత్రిలో డాక్టర్లు, సిబ్బంది ఎవరూలేరు. ఈ క్రమంలో యాదమ్మ బెడ్‌పై నుంచి కిందకు జారిపడింది. తాపీగా వచ్చిన సిబ్బంది యాదమ్మను వాహనంలో వికారాబాద్ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే యాదమ్మ మృతి చెందిందని వైద్యులు ధ్రువీకరించారు. పరిగి సాధన ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే యాదమ్మ మృతి చెందిందని మృతదేహాన్ని ఆస్పత్రి వద్దకు తీసుకొచ్చి బంధువులు ఆందోళనకు దిగారు. ఆస్పత్రి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఐ సంతోష్ ఆస్పత్రికి వద్ద చేరుకుని సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని చెప్పి ఆందోళన నుంచి విరమింపజేశారు. యాదమ్మ మృతదేహనికి పరిగి ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

నూర్పిడి యంత్రానికి చీర చుట్టుకొని మహిళ దుర్మరణం

దుద్యాల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): నూర్పిడి యంత్రానికి చీర చుట్టుకొని మహిళ దుర్మరణం చెందింది. ఈ ఘటన దుద్యాల మండలంలోని హకీంపేట్‌లో గురువారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మంగలి హేమలత(25) గురువారం తోటి కూలీలతో కలిసి పనులు చేస్తున్న క్రమంలో యంత్రం రాడ్డుపై నుంచి దాటి వెళ్లేందుకు ప్రయత్నించగా తిరుగుతున్న నూర్పిడి యంత్రం రాడ్డుకు చీర చుట్టుకోవడంతో హేమలత శరీరం సగభాగం వరకు యంత్రంలోకి వెళ్లి శరీరం రెండు భాగాలుగా తెగిపడింది. దీంతో అక్కడున్న వారందరూ భయందోళనకు గురయ్యారు. మృతురాలికి ఓ కూతురు, కుమారుడు ఉన్నారు. హేమలత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రి తరలించారు.

ఇంజన్ వేడెక్కి బైక్ దగ్ధం



కీసర రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఇంజన్ వేడెక్కి బైక్ దగ్ధమైంది. ఈ ఘటన శుక్రవారం నాగారం మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. బోడుప్పల్‌కు చెందిన ప్రవీణ్ తన బైక్‌పై పని నిమిత్తం సిద్దిపేటకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో అతడు నాగారం మున్సిపాలిటీ ఎస్వీనగర్‌లోని లలితా ఫిల్లింగ్ స్టేషన్ వద్దకు రాగానే బైక్ ఇంజన్ వేడెక్కి మంటలు వచ్చాయి. గమనించిన ప్రవీణ్ బైక్‌ను పక్కకు నెట్టేసాడు. వెంటనే మంటలు పెద్దఎత్తున చెలరేగి బైక్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన పెట్రోల్ ట్యాంకర్లు నిలిపి ఉన్న బంకు వద్ద జరగటంతో అక్కడి సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారు.

ఆటో-లారీ ఢీ.. 8 మంది కూలీలకు తీవ్ర గాయాలు



క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తున్న స్థానికులు

కొడంగల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఆటో, లారీ ఢీకొన్న సంఘటనలో 8మంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. కొడంగల్ నుంచి హస్నాబాద్‌కు వెళ్తున్న ఆటో, మహబూబ్‌నగర్ నుంచి కొడంగల్ వైపు వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ఆలవేలు, సమ్రీన్, గౌసియాబేగం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం తాండూరు ఆసుపత్రికి రెఫర్ చేశారు.

వృద్ధురాలి అదృశ్యం



నీలమ్మ

తాండూరు రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): బ్యాంకుకు వెళ్లిన వృద్ధురాలు తప్పిపోయిన ఘటన తాండూరు పట్టణంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని అంతారం గ్రామానికి చెందిన కేసీ నీలమ్మ అనే వృద్ధురాలు కొడుకు మల్లేశంతో కలిసి శుక్రవారం తాండూరులోని ఎస్‌బీఐ(ఏడీబీ) బ్యాంకులో డబ్బులు డ్రా చేసుకునేందుకు వెళ్లింది. ఆధార్ కార్డు జిరాక్స్ కోసం బయటికి వెళ్లిన కుమారుడు వచ్చేలోపు నీలమ్మ కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల వెతికినా ఎక్కడా కనిపించలేదు. అయితే నీలమ్మకు కొంత మతిస్థిమితం సరిగ్గా లేదని కుటుంబీకులు తెలిపారు. నీలమ్మ ఎక్కడైనా కనిపిస్తే సెల్:9908870572 నెంబర్‌కు సమాచారం అందించాలని కుటుంబీకులు కోరారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 10 మందికి జైలు

తాండూరు, జనవరి 3(ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన పది మందికి జైలుశిక్ష పడినట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. తాండూరుకు చెందిన బాలకృష్ణయ్యకు మూడు రోజులు, కోట బాస్పల్లికి చెందిన వడ్డె మహేష్, హన్మాపూర్‌కు చెందిన యాదగిరికి రెండు రోజులు జైలుశిక్ష విధించారు. రేగొండికి చెందిన రత్నం, కల్లూర్ పాండు గౌడ్, కర్నికలాన్‌కు చెందిన రాజుగౌడ్, తాండూరుకు చెందిన రియాజ్, సంజీవరెడ్డి, రామకృష్ణారెడ్డి, బెన్నూర్‌కు చెందిన నారాయణలకు ఒక రోజు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. తోపుడు బండితో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న తాండూరు పట్టణానికి చెందిన మక్సూద్‌కు రూ.500జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.2500 జరిమానా విధించినట్లు సీఐ ఈ సందర్భంగా వివరించారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృత్యువాత

తాండూరు రూరల్, జనవరి 3, (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఎద్దు మృత్యువాతపడింది. ఈ ఘటన మండలంలోని బిజ్వార్ గ్రామశివారులో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బ్యాగరి వెంటప్ప ఎద్దు గ్రామ శివారులోని జక్కేపల్లి వెంకటలక్ష్మి పొలంలో నుంచి వెళుతుండగా విద్యుత్ తీగలు పూర్తిగా కిందికి ఉండటంతో ఎద్దుకు తగిలాయి. దీంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అయితే ఐదు రోజుల కిందట కూడా ఇదే ఎద్దు తోకకు విద్యుత్‌వైర్లు తగిలి షాక్‌గురై తృటిలో ప్రాణాలతో బయటపడింది. కాగా, శుక్రవారం వైర్లు ఎద్దు ముఖానికి తగలడంతో మృతిచెందింది. దీంతో రూ.70వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు బ్యాగరి వెంకటప్ప తెలిపారు.

సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శం



వికారాబాద్: సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు

వికారాబాద్/ధారూరు/కోట్‌పల్లి/బొంరాస్‌పేట్/పూడూరు/ తాండూరు/తాండూరు రూరల్/యాలాల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శనీయమని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఏఐకేఎంఎస్, పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, గోపాల్ పాల్గొన్నారు. అదేవిధంగా ధారూరు నాగసమందర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో హెచ్‌ఎం రమేశ్ సావిత్రీబాయి చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పూలమాలవేసి సన్మానించారు. కోట్‌పల్లి మండలంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో ఎంఈవో చంద్రప్ప ఉపాధ్యాయులను సన్మానించారు. బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, ఎంఈవో హరిలాల్, ఏపీసీ చైర్మన్ బుగ్గమ్మ పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తూర్ గ్రామంలో కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య పాల్గొన్నారు. అదేవిధంగా పూడూరు మండలంలోని కడ్మూరు పాఠశాలలో హెచ్‌ఎం మధు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మన్ మంచన్‌పల్లి లక్ష్మి, కార్యదర్శి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా తాండూరులోని జ్యోతిరావుపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బీసీ నేత బాలకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు కుర్చీలు, ప్యాడ్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ నరేష్ పాల్గొన్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం తాండూరు శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మధులత, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గాంధీనగర్‌లో కౌన్సిలర్ సంగీత ఠాకూర్ ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. దన్నారం యజ్ఞ ఫౌండేషన్ నిర్వాహకుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గాజుల బస్వరాజ్ గురుకుల పాఠశాలకు రూ.25వేల చెక్కును అందజేశారు. ప్రిన్సిపాల్ అనురాధ, ఆఫీస్ కోఆర్డినేటర్ రామకృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా జినుగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జినుగుర్తి జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం మృత్యుంజయస్వామి, ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం నాగప్ప సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అజ్మత్‌అలీ, ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింములు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తుల్జమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఐనెల్లి గ్రామ శివారులోని మోడల్ స్కూల్‌లో పాఠశాలలో ప్రిన్సిపాల్‌శ్రీదేవి, ఉపాధ్యాయులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా యాలాల మండలంలో తహసీల్దార్ అజయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శరణ్ పాల్గొన్నారు. కొడంగల్‌లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.విజయ్‌కుమార్, వీబీఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో రెవెల్యూషనరీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భీమారాజు ఆధ్వర్యంలో, కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో, హుసేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం క్రాంతికుమార్ ఆధ్వర్యంలో, పెద్దనంది గామలో దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.రఫీ, వెంకటమ్మ, ఏర్పుల రాములమ్మ పాల్గొన్నారు. అదేవిధంగా సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కొడంగల్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు, అంబేడ్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షుడు రమేశ్‌బాబు, శ్రీనివాస్, కృష్ణంరాజు, బుస్స చంద్రయ్య,ఉమామహేశ్వరి పాల్గొన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి నివాళులర్పించారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో..



మేడ్చల్ టౌన్: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న విక్రమ్‌రెడ్డి

మేడ్చల్ టౌన్/శామీర్‌పేట్/ఘట్‌కేసర్/ఘట్‌కేసర్ రూరల్/ జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బీజేపీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి సావిత్రీబాయి చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు, ప్రేమ్‌దాస్, వంశీధర్‌రెడ్డి, రాజు, వంశీ పాల్గొన్నారు. అదేవిధంగా శామీర్‌పేటలోని ప్రభుత్వ గురుకుల డిగ్రీ మహిళ కళాశాల్లో ప్రిన్సిపల్ డాక్టర్ ఇషత్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అధ్యాపకులు పాల్గొన్నారు. ఘట్‌కేసర్ జడ్పీ బాలుర హైస్కూల్‌లో హెచ్‌ఎం పాపిరెడ్డి సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఘట్‌కేసర్, రాజీవ్ గృహకల్ప కాలనీల్లో సీపీఎం, దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, సబిత, అరుణ, అలివేలు, యాదగిరి పాల్గొన్నారు. అదేవిధంగా నాగారం మున్సిపాలిటీ జడ్పీహెచ్‌ఎస్‌లో మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, రాములు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రతాప్‌సింగారం జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్‌ఎం రవికుమార్ సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీడీ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

సీఎం చొరవతో శామీర్‌పేటకు మహర్దశ

శామీర్‌పేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి చొరవతో శామీర్‌పేట మండలానికి మహర్దశ సంతరించుకోనుందని మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్ అన్నారు. రెండోఫేజ్‌లో జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు సీఎం మెట్రోట్రైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలోగురువారం శామీర్‌పేట మండలం తూంకుంటలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్‌కమిటీ సభ్యుడు ముజీబుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్స్ మధుసూదన్‌రెడ్డి, బిక్షపతి, ఇందిర, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్‌గౌడ్, తుంకి రమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా ఊరడమ్మ బోనాలు



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

కొడంగల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నారంలో శుక్రవారం ఊరడమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు గ్రామంలో బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకొని ప్రత్యేక నైవేద్యాలతో మొక్కులు తీర్చుకున్నారు. పాడి పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

వైభవంగా రేణుక ఎల్లమ్మ జాతర

తాండూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): వాల్మీకినగర్ రేణుకాఎల్లమ్మ బోనాల జాతర ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి ఈ జాతర ఉత్సవాలు రెండు రోజుల పాటు కొనసాగుతాయి. జాతర మహోత్సవాలు ఆలయకమిటీ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన, మహానైవేద్యం, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టారు. నాగులపల్లి నర్సింహులు పూజారి బృందం నిర్వహించిన అమ్మవారి కథ ఆకట్టుకుంది.

అపరిచితుల మాటలు నమ్మొద్దు

ధారూరు, జనవరి3 (ఆంధ్రజ్యోతి): మానవ అక్రమ రవాణ నిరోధంపై శుక్రవారం ధారూరు బాలుర ఉన్నత పాఠశాలలో మానవ అక్రమ రవాణ నిరోధక విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్‌సీ అలీమోద్దీన్, సఖీ కేంద్రం ఇంచార్జి సుమలత మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల మాయమాటలు, మోసపూరితమైన మాటలను నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీదేవి, హెచ్‌సీ ఆనందం గౌడ్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు



ఘట్‌కేసర్ రూరల్: సీఎం రేవంత్‌రెడ్డితో నేతలు

శామీర్‌పేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): శామీర్‌పేట మండలం నుంచి తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు వలందాస్ మురళీగౌడ్, లక్ష్మీనారాయణ, హరికృష్ణ, జగదీశ్‌గౌడ్, తదితర నాయకులు కలసి శుక్రవారం హైదరాబాద్‌కు తరలివెల్లారు. వీరు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, మంత్రి పొన్నం ప్రభాకర్‌లను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలనిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు డబుల్ డెక్కర్ కారిడార్‌లో మెట్రో రైల్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘట్‌కేసర్ రూరల్: సీఎం రేవంత్‌రెడ్డిని శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గ బీ-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎంను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఘనాపూర్ మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, నాయకులు నానావత్ సురేష్‌నాయక్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

డీజీపీని కలిసిన మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి



కొడంగల్: కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి డీజీపీ డాక్టర్ జితేందర్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో డీజీపీని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ మంత్రికి న్యూఇయర్ విషెస్



వికారాబాద్: మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో వికారాబాద్ బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున హైదరాబాద్‌లోని మాజీ మంత్రి నివాసంలో కలిసి న్యూ ఇయర్ విషెస్ తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్, చంద్రశేఖర్‌రెడ్డి, గయాజ్, అశోక్, ప్రభాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కష్టపడిన వారిని గుర్తించాలి

పూడూరు, జనవరి 3, (ఆంధ్రజ్యోతి): పార్టీ, ప్రజల కోసం కష్టపడి పనిచేసే వారిని గుర్తించి మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ కోరారు. శుక్రవారం ఆయన పూడూరు మండలంలో మాట్లాడుతూ బీజేపీ పూడూరు మండల అధ్యక్షుడి ఎన్నికను శనివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అధ్యక్ష పదవి కోసం చాలా మంది ఆశావహులు ఉన్నారని, జెండా మోసి, అహర్నిశలు కష్టపడుతున్న వారిని గుర్తించాలని కోరారు. ఎన్నికకు ముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. మండల అధ్యక్షుడి పదవి రేసులో ప్రస్తుతం ఉన్న రాఘవేందర్, మాజీ అధ్యక్షుడు అనిల్, మరికొందరు ఉన్నట్లు సమాచారం.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

మోమిన్‌పేట్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. శుక్రవారం మండలంలోని మొరంగపల్లి గ్రామంలో ఎంపీడీవో విజయలక్ష్మీ ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. వారం రోజుల్లో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

యాలాల, జనవరి 3, (ఆంధ్రజ్యోతి)అగ్గనూరుకు చెందిన ఉప్పరి వెంకటయ్య అనారోగ్యంతో హైదరాబాద్ దక్కన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి వెంకటయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని వెంకటయ్యకు సూచించారు.

సంక్షిప్తంగా..

అయ్యప్పస్వామి స్వర్ణాభరణాల ఊరేగింపునకు ఆహ్వానం

మోమిన్‌పేట్: ఈ నెల 14న సంక్రాంతి పండగ సందర్భంగా సదాశివపేట అయ్యప్పస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరిగే అయ్యప్పస్వామి స్వర్ణాభరణాల మహోత్సవానికి హాజరు కావాలని తహసీల్దార్ మనోహరచక్రవర్తితో పాటు రెవెన్యూ అధికారులకు గురుస్వామి నవాబురాచిరెడ్డి ఆలయ కమిటీ తరపున శుక్రవారం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

దుద్యాల: దుద్యాల మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం పీఆర్‌టీయూ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎంఈవో విజయరామారావు, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు నరేందర్ విడుదల చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీరోడ్లు ప్రారంభం

మేడ్చల్ టౌన్: మున్సిపల్ పరిధిలోని 16, 3వ వార్డుల్లో నిర్మిస్తున్న సీసీరోడ్లను మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, అర్చన పాల్గొన్నారు.

నర్సరీలకు విత్తనాల పంపిణీ

కోట్‌పల్లి: ఉపాధి హామీ పథకం ద్వారా నర్సరీలకు శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఫీల్డ్‌అసిస్టెంట్లకు ఏపీవో ఎలీషా జామ, నిమ్మ, మునగ, వివిధ రకాల విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

కొడంగల్ రూరల్: మండలంలోని ఉడిమేశ్వరంలో నరేందర్‌రెడ్డి, నర్సింహులు, లక్ష్మికి ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గం

పరిగి: గిరిజన ఉపాధ్యాయ సంఘం(టీజీయూఎస్) పరిగి మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిమ్యానాయక్, కల్యానాయక్ తెలిపారు. సంఘం మండల అధ్యక్షుడిగా వి.రఘు, ప్రధానకార్యదర్శిగా జె.హరిశ్చందర్, గౌరవ అధ్యక్షుడుగా నీలిసింగ్, అసోషియేట్ అధ్యక్షుడిగా వెంకట్, కోశాధికారిగా డి.హన్మంత్, ఉపాధ్యక్షులు రమేశ్, మీడియా కన్వీనర్‌గా రాజు, మహిళా ఉపాధ్యక్షులుగా సంగీతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పెంపు హర్షనీయం

పరిగి: పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పెంపు హర్షనీయమని బీజేపీ పరిగి పట్టణ ప్రధానకార్యదర్శి వార్ల ఆంజనేయులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతేడాదికి రూ.6వేల సాయం వచ్చేదని, ప్రధాని నరేంద్రమోదీ కొత్త సంవత్సరం కానుకగా రూ.6 నుంచి రూ.10 వేలకు పెంచడంతో కేంద్రప్రభుత్వం పేద రైతులకు అండగా నిలుస్తుందని తెలిపారు.